


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

ఆదివారం 25 ఫిబ్రవరి 2024 పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305


# ప్రజలు ఆశీర్వదించి మార్పుకోరి ఆదరించారు

**ప్రజలు ఆశించిన విధంగానే ప్రజా నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తాం.**

**రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.**



**బోధన్ డివిజన్ ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 24,** ప్రజలు ఆశీర్వదించి మార్పు కోరుతూ, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని, ప్రజాభిప్రాయం మేరకు పనిచేస్తామని రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం బోధన్ పట్టణం శక్కర్ నగర్ నిజాం చెక్కెర కర్మాగారం లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు అభిప్రాయ సేకరణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే చర్యలు చేపడుతుందని అన్నారు. ఆరు గారంటీల్లో భాగంగా ఇప్పటికే రెండు అమలవుతున్నాయి అని, మరో రెండు పథకాలను ఈ నెల 27న ప్రారంభిస్తామన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ ఆద్వర్యంలో ప్రతీ ఒక్కరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, నిపుణులతో చర్చించి ఫ్యాక్టరీ పునరుద్ధరిస్తామని అన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ఫ్యాక్టరీ ప్రారంభిస్తే జరిగే లాభాలు, నష్టాలపై చర్చించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. కేంద్రంలో అధికారం లో వున్న బీజేపీ చెరుకు రైతులకు మద్దతు ధర

మిగతా2లో..

## నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే ప్రారంబించాలి



**బోదన్ పిబ్రవరి 24(ప్రజా జ్యోతి )**

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పరిశీలనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సాంకేతిక శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి ఎన్ ఎస్ ఎఫ్ ను వెంటనే ప్రారంభించాలని అందుకు రైతులకు తగిన గ్యారంటీని ఇచ్చినట్లయితే చెరుకు పంట పండించడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని తెలుపుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ నిజాం శుగర్ ఫ్యాక్టరీ ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద ఫ్యాక్టరీగా పేరొందిందని కావున ఇలాంటి ఫ్యాక్టరీని తెరిపించినట్టయితే కార్మికులకు నిరుద్యోగులకు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు అతివృష్టి కి అనావృష్టి కి తట్టుకోనిలబడేది ఒక చెరుకు పంట ఒక్కటేనని అలాగే తక్కువ సాగునీరుతో చెరుకు పంట పండించవచ్చని ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువ అనేది రైతులకు ఉందని కావున రైతుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని చెరుకు పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ తగు చర్యలు తీసుకున్నట్లయితే ప్రజలకు ఉపయోగపడుతుంది అని వారు తెలిపారు మరియు ఫ్యాక్టరీని ఇతర చోట కాకుండా ప్రస్తుతం ఉన్న ప్లేస్ లోనే రిపేరు చేయించి పునరుద్ధరించాలని కోరుతున్నామన్నారు గత పాలకులు లాగా కాలయాపన చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం నాయకులు హీరోల పోశెట్టి మరియు న్యూ డెమోక్రసీ నాయకులు పోశెట్టి సుధాకర్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు



## గత ప్రభుత్వం బిఆర్ఎస్ అవినీతి బయటపెట్టిన

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:**
జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతు పేదోని సొంత ఇల్లు సాకారం కోసం గత ప్రభుత్వం తీసుకొచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మన నిజామాబాదు కి 2,330 మంజూరు అయితే పూర్తి అయినవి 648 అని వీటి అభ్యర్థుల ఎంపిక కూడా జీవో కు వైతిరేకంగా జరిగిందని, జీవో ప్రకారం అర్బన్ లో కేటగిరి ప్రకారం Sc -17, St-6%, మైనారిటీ -12% మిగతా వర్గాల వారిని సమానం చేస్తూ ఆర్థిక రేఖకు

మిగతా2లో..

## విలేకరులపై దాడి చేయడం అమానుష చర్య....

**- పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్...**



**రుద్రూర్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని మండల సమీకృత కార్యాలయం వద్దకు వెళ్లిన ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ప్రతినిధులపై కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కొంత మంది దాడి చేయడం అమానుష చర్య అని విద్యార్థుల నుంచి విచ్చలవిడిగా ఫేర్వెల్ పార్టీ పేరుతో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన వార్తలపై వివరణ ఇవ్వకుండా కస్తూర్బా గాంధీ ఎస్ హెచ్ ఓ విద్యార్థుల తల్లిదండ్రులకు పిలిపించి వారిని రెచ్చగొట్టి పత్రిక ప్రతినిధులపై దాడికి ఉసిగొల్పడం ప్రజాస్వామచర్య అని అన్నారు. పాఠశాలలో జరిగిన అవకతవకలు ప్రశ్నిస్తున్న విలేకరులపై దాడులు చేయడం అంటే సమాజంపై దాడి చేయడమే దీనిని పిడిఎస్ యు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పాఠశాల ఎస్ హెచ్ ఓ పై వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## గత ప్రభుత్వం బిఆర్ఎస్
# అవినీతి బయటపెట్టిన

(మొదటిపేజీ తరువాయి..)

దిగువ ఉన్న వారికీ కేటాయింపు జరగాలి కానీ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా ఒక వర్గానికి 48% కేటాయించి మిగతా వర్గాల ప్రజలను మోసం చేసారని, కేటాయించిన వాటిలో కూడా బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు, ఇల్లు ఉన్న వారికే ఇల్లు ఇచ్చారని, జీవో ప్రకారం వార్డ్ సభ పెట్టి అభ్యర్థుల తుది జాబితా విడుదల చేయాలి కానీ అలా జరగలేదని అన్నారు,కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని అన్నారు, వెంటనే అర్హులైన పేదవారిని ఎంపిక చేసి, ఆ ఇళ్లను మరమత్తు చేసి ఇవ్వాలని, దానికి స్పెషల్ ఫండ్ కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు,జిల్లా మంత్రిగారికి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు, అలాగే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో కోట్ల రూపాయలు వచ్చిన నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధ్వనంగా ఉందని గత పాలకులు నిధులు స్వాహా చేసి పాలనను గాలికి వదిలేసారని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 కింద 162 కోట్ల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం విడుదల చేసిందని అలాగే వాటర్ సప్లై కోసం 217 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని తప్పకుండ ఆ నిధులతో త్వరతగాతిన పనులు పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది, %ఖఖీ×ణజ% నిధులు 60 కోట్లు మరియు 61 కోట్ల నిధులు %ూణఖీ% 100 కోట్లు నిధులు గతంలో మంజూరు అయినవి వాటిని ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేయడం జరిగిందని, మా నియోజకవర్గ అభివృద్ధి కి వెంటనే వాటిని కూడా విడుదల చేయాలనీ జిల్లా ఇంచార్జ్ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి అసెంబ్లీ లొ వినతిపత్రం ద్వారా కోరడం జరిగిందని ,ప్రభుత్వ పాఠశాలలో కూడా సరైన మౌలిక సదుపాయలు లేవని వాటికీ కూడా నిధులు మంజూరు చేయాలనీ, వచ్చే విద్య సంవత్సరానికి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సౌకర్యల కల్పనకు కృషి చేస్తానన్నారు,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడితే ఆరు గ్యారెంటీలు మాట్లాడుతున్నారు వాటితో పాటు మేనిఫెస్టో లొ ఉన్న హామీల సంగతి ఏంటి అని ప్రశ్నించడం జరిగింది, వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ, మహిళలకు 2500,నిరుద్యోగ భృతి అవన్నీ అమలు చేయాలనీ, ఆరు గ్యారెంటీలు కూడా ఎన్నికల కోడ్ కు ముందు అమలు చేయాలని, ఎన్నికల కోసం, ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తుందని మండిపడ్డారు, ఈ కార్యక్రమంలొ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,కార్పొరేటర్ మాస్టర్ శంకర్,మండల అధ్యక్షులు పుట్ట వీరేందర్, గడ్డం రాజు, రోషన్ లాల్ భోర, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి నాయకులకు క్షమాపణ చెప్పిన విద్యార్థినుల తల్లిదండ్రులు....

**రుద్రూర్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని సమీకృత మండల సముదాయ కార్యాలయం ఎదుట శుక్రవారం జరిగిన విలేకరుల పై దాడి విషయంలో ఏబివిపి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కస్తూర్బ గాంధీ పాఠశాల విద్యార్థినుల తల్లిదండ్రులు శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏబివిపి నాయకులకు క్షమాపణ చెప్పారు. శుక్రవారం సమీకృత మండల సముదాయ కార్యాలయం ఎదుట జరిగిన సంఘటనలో ఏఐఎస్ బి, టిఎస్ విఎస్ విద్యార్థి సంఘాల పై చర్యలు తీసుకోవాలని అనబోయి, తెలియక ఏబివిపి విద్యార్థి సంఘాల నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మేము క్షమాపణ కోరుతున్నామని వారు తెలిపారు.



# ప్రజలు ఆశీర్వదించి మార్పుకోరి ఆదరించారు

(మొదటిపేజీ తరువాయి..)

అందించాలన్నారు. చెరుకు ఆధారిత ఉత్పత్తులను సైతం కొనుగోలు చేసి రైతుల సంక్షేమానికి సహకరించాలన్నారు. కేంద్రం ఎప్పుడూ నిజాం షుగర్స్ కర్మాగారం విషయంలో మాట్లాడక పోవడం శోచనీయమన్నారు. రైతులు చెరుకు అందించేందుకు ముందుకు రావాలని, ఇందుకు అనుగుణంగా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం తగిన చర్యలు చేపడతా మని శ్రీధర్ బాబు అన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంలో పలు ఇబ్బందులు, అడ్డంకులు వున్నాయ ని అయిన చెప్పిన మాటకు కట్టుబడి ఫ్యాక్టరీకి తెరిపిస్తామన్నారు. రాష్ట్రంలో సీ ఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చిత్తశుద్ధి, లక్ష్యం, సంకల్పంతో అభివృద్ధి పనులు జరిపిస్తామని అన్నారు. చిన్నపాటి, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రత్యేక పథకం అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యులు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ .. చెరుకు పండించే రైతులు , ఫ్యాక్టరీ కి కావాల్సిన చెరుకు అందించాలన్నారు. చెరుకు పంట సాగుకు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంలో ప్రభుత్వం స్పష్టతతో వుందని, రాబోయే రోజుల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి, పంట దిగుబడి అధికంగా అయ్యే చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల మాజీ ఏమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ అనవసర పథకాలు పెట్టి, పన్నుల పెర ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. నిజాం షుగర్ పునరుద్ధరణ కమిటీ చైర్మన్, రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరుల సమక్షంలో ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంలో పలువురి అభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో ఈరవత్రి అనీల్, తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత ఎల్లయ్య యాదవ్, ఆర్డీఓ రాజా గౌడ్, తహశీల్దార్ కే. గంగాధర్, ఫ్యాక్టరీ అధికారులు, నాయకులు పాష మోయినొద్దిన్, తలారి నవీన్, బిల్లా రామ్ మోహన్, నారాయణ, సుభాష్, బంజ శంకర్, కలీం తో పాటు పలువురు రైతులు ఉన్నారు.

## సమతరాజ్య స్వప్నికుడు సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:** "ఐసా చాహు రాజ్ మై సబ్ రహే ప్రసన్న, చోటే బడే రహే రవిదాస్ ప్రసన్న" (సమాజంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరు సమానులుగా ఉండాలనేదే నేను కోరుతున్నాను) ఆరు వందల ఏండ్ల క్రితం సమసమాజాన్ని అకాక్షించిన గొప్ప సమతావాది సంత్ రవిదాస్ మహారాజ్ అంటూ ధర్మ సమాజ్ పార్టీ (డి.ఎస్.పి) మోర్తాడ్ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ వెల్లడించారు. శనివారం సాయంత్రం జిల్లా నిజమాబాద్ మోర్తాడ్ మండలంలోని మహాత్మా ఫూలే విగ్రహం వద్ద రవిదాస్ 647వ జయంతినీ పలు సంఘాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమేష్ మహారాజ్ పై విషయాల్ని వివరిస్తూ "ది అన్టచబుల్" అనే గొప్ప గ్రంథాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ సంత్ రవిదాస్ కు సమర్పించిన చరిత్రను ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ జన్మదిన కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం నేతలైన మాల్లురి రాజారాం, జంబావ చమార్, ఎం. గంగాధర్, దార్ల లక్ష్మీనర్సయ్య మహారాజ్, అజయ్ మహారాజ్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నేత అంగులీ మాలజీ, సురేష్ వాగ్మారే, జర్నలిస్ట్ సమ్రాట్ అశోక్, మూల్ నివాసి మాలజీ తదితర్లు పాల్గొన్నారు.



## గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:** నాళేశ్వర్ గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి మహ శివరాత్రి సందర్బంగా గ్రామ స్థాయి క్రికెట్ మరియ వాలిబాల్ టోర్నమేంట్ ను నిర్వహించడం జరుగుతుంది,నాళేశ్వర్ గ్రామంలో ఆతి పూరతమైన శివాలయం, స్వయంబు గా వేలసిన శివాలయన్ని దర్శించుకోని యువకులు ఆంతా ఈ పోటీల్లో పాల్గోనడం జరుగుతుంది, పోటీల్లో బాగంగా నాళేశ్వర్ లో ఈ రోజు గ్రామస్థాయి క్రికేట్ టోర్నమేంట్ ను ప్రారంబించడం జరిగింది.. ఈ పోటీలు వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతాయి అని,మొదటి ప్రైజ్ 7777, ద్యాగ సరీన్,మాజి సర్పంచ్, 6666 రేండవ ప్రైజ్ సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు, వాలిబాల్ టోర్నమేంట్ మొదటి ప్రైజ్ ను శ్రీనివాస్ 5555,రేండవ ప్రైజ్ ను 4444 చిన్నదోడ్డి ప్రవిణ్ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,మాజి సర్పంచ్ ద్యాగ సరిన్,మాజి ఊప సర్పంచ్ బాగాజి లక్ష్మణ్,కాంగ్రేస్ నాయకులు, హరీష్, ప్రహ్లద్ ,రణవిర్, మహేష్, లక్ష్మణ్, ముత్యం, ఊన్నారు.



## ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:** మన ప్రియతమ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు గారి జన్మదిన సందర్భంగా పలి మెల మండలంలో అంగన్వా డీ స్కూల్ లో పిల్లలకు స్వీట్ బిస్కెట్స్ పంపిణి చేసి శ్రీను బాబు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండెర రాజేందర్ మాట్లాడుతూ దివంగత నేత అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి అకాల మరణం పొందిన తర్వాత శ్రీపాద రావు గారి ఆశయా లను ముందుకు తీసుకెళ్లాలని శ్రీధర్ బాబు గారు రాజకీయాలలోకి అరంగేట్రం చేశారు తండ్రి ఆశయ సాధనలో అన్నకు వెన్నంటే ఉంటూ అనునిత్యం ప్రజలకి అందుబాటులో శ్రీను బాబు గారు ఉండి ప్రజా సమస్యలని పరిష్కరించడం లో ముందుంటారు ప్రతి కార్యకర్తనీ తన సోదరభావంతో భావించి ఎ కష్టం వచ్చిన నేనున్నానంటూ వెనకుండి ప్రోత్సహిస్తాడు అలాంటి గొప్ప మనసున్న మన అభిమాన నాయకుడు దుద్దిల్ల శ్రీను బాబు గారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా ఆనందంగా జీవించాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ దుద్దిళ్ల శ్రీను బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలుతెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గుండెబోయిన వెంకటస్వామి జిల్లా కార్యదర్శి బడిష్ సారయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తోలం శ్రీనివాస్ దాసరి రాజు మోతే ఉమేష్ యాదవ్ లంగారి ధనరాజు జనగాం ప్రభాకర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.



## వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 24**
మాక్లూర్ మండలం మామిడిపల్లి శివారులో గల శ్రీ అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు పురస్కరించుకొని శాంతి పాఠము,ద్వార తోరణ ద్వాజకుంభ ఆరాధన,పంచ సూక్త హెూమం,పూర్ణ హుతి, సాయంకాల సమయంలో హనుమత్ వాహనము,నివేదన, బలిహారణ,నీరజనం వంటి కార్యక్రమలు జరిగాయి.భక్తులు అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమృత లత,వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మాఘ పూర్ణిమ విశిష్టత తెల్పిన బౌద్ధ పండితులు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 24:**
జిల్లా నిజామాబాద్, మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని మోక్షానంద బుద్ధ విహార్ లో మాఘ పౌర్ణమి ఘనంగా జరిగింది. ఈ శుభ సందర్బంగా విశ్వ విఖ్యాత బౌద్ధ పండితులు భంతే ధమ్మరకి?త ధార్మిక ప్రవచనం చేశారు. బౌద్ధ చరిత్రలో ప్రతి పూర్ణిమకు ప్రత్యేక విశిష్టతలు ఉన్నాయి. గౌతమ బుద్ధుడు సంబోధి జ్ఞానాన్ని పొందిన తర్వాత ప్రతీత్య సముత్పాదాన్ని అనులోమ పద్ధతిలో స్మరించుకోవటాన్ని వివరించారనీ అన్నారు. అయితే దానిని భంతేజి సులభమైన భాషలో, చిన్న చిన్న ఉపమానాలతో దుఃఖ విముక్తి గురించి, నిర్వాణ సాధన గురించి విపులంగా హాజరైన ఉపాసకులకు ఆయన వివరించారు. ప్రవచనం అనంతరం భోజనాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ ధమ్మ కార్యక్రమంలో సుమారు ఆరవై మంది పాల్గొన్నారు. ప్రత్యేకంగా ముంబై మహానగరం నుంచి ఉపాసకులు మూల్ నివాసి మాలజీ వారి సతీమణి మమత మాలజీ, తోడుగా స్థానిక బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల ప్రతినిదులు మంచి సంఖ్యలో పాల్గొనడం విశేషం.

